PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 86 | 11 శనివారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## గురజాడ తొలి స్నాతకోత్సవం విశాఖలో తగదు


- విజయనగరంలోనే నిర్వహించాలని కోరిన బొత్స

**అమరావతి,జూలై10( ప్రజా సీమ ):**

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ గురజాడ-విజయనగరం తొలి స్నాతకోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహించాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని బొత్స సత్యనారాయణ తన లేఖలో కోరారు.జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవంపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు బొత్స లేఖ రాశారు. ఈ లేఖలో బొత్స.. స్నాతకోత్సవానికి ఆహ్వానం అందించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలో విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించడం సముచితమని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయని లేఖలో తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లా ప్రజల గౌరవం, ఆనందం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగర ప్రజల అభిప్రాయాలను గౌరవించి, జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని విజయనగరంలోనే నిర్వహించేలా నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని గవర్నర్‌ను కోరారు. విజయనగరం ప్రజల అసంతృప్తి, నిరసనలను ఈ లేఖ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకువస్తున్నట్టు బొత్స తెలిపారు.

# టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సీఎం ఆదేశం...

- సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన
- ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన డిజిపి




**అమరావతి,జూలై10( ప్రజా సీమ ):**

సోషల్ మీడియా అంశంపై ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ జరిగింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై డీజీపీ, ఇతర పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియోలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం వెంటనే టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కొత్తగా పీపీలను నియించు కోవాలని ఏపీ కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్యాలు, అసలు విషయాలు వక్రీకరిస్తే మాత్రం ఉపేక్షించవద్దని మంత్రు గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఈరోజు నుంచే సోషల్ మీడియాపై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాపై ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీలో కూడా చర్చించాలని ఆదేశించింది. వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం నుంచి దృష్టి మరల్చేందుకు కొత్త పద్ధతి ఎన్నుకున్నా రని మంత్రులకు సీఎం చంద్రబాబు చెప్పారు. వారు కావాలని ఎమ్మెల్యేలను రెచ్చగొడుతున్నారని... వైసీపీ వాళ్లు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సూచించారు. వైసీపీ ట్రాప్‌లోకి లాగేందుకు చూస్తోందని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతపురం సహా మిగతా జిల్లాలలో జరిగిన సంఘటనలను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లిన సమయంలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. రెవెన్యూ, ఇతర సమస్యలపై కూడా ఫోకస్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## శ్రీ కోదండరామాలయంలో వైభవంగా 'శ్రీ మహాలక్ష్మి దీప పూజ'

**విశేషంగా తరలివచ్చిన మహిళలు**





**ప్రజా సీమ : చంద్రగిరి.**

స్థానిక ప్రసిద్ధ పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ కోదండరామాలయంలో భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'శ్రీ మహాలక్ష్మి దీప పూజ' మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. చంద్రగిరి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) పులివర్తి నాని నేతృత్వంలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక పూజా కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి మహిళా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని - సుధారెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ ఆంజనేయస్వామి వారికి ఎమ్మెల్యే నాని దంపతులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

**ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవో డాక్టర్ ఎ. శరత్**

ప్రత్యేక అతిథిగా విచ్చేయగా, ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయనను ఆప్యాయంగా పలకరిస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు. పూజా ఉత్సవానికి హాజరైన మహిళలను, భక్తులను, పార్టీ కార్యకర్తలను మరియు ఆలయ సిబ్బందిని ఎమ్మెల్యే నాని పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ పూజా వేదిక వద్దకు ఆహ్వానించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్క మహిళ నిండు సుమంగళిగా వర్ధిల్లాలనే సత్సంకల్పంతో ఈ దీప పూజను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సుమారు 2,000 మంది మహిళలతో అత్యంత వైభవంగా సాగుతున్న ఈ దీప పూజా మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ వర్గాలు అన్ని రకాల పటిష్టమైన పక్కా ఏర్పాట్లను పూర్తి చేశాయి.





## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

- హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
- ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
- ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్,జూలై10( ప్రజా సీమ ):**

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరో సారి ఆరోపించారు. ఇది ప్రపంచ మంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడ నట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండి పడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు.

...మిగతా 2 లో...



## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన

**నల్లగొండ,జూలై10( ప్రజా సీమ ):**

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుం దనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మి డిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండి పడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

...మిగతా 2 లో...

## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి

**హైదరాబాద్,జూలై10( ప్రజా సీమ ):**

మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచి స్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

...మిగతా 2 లో...

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల

**హైదరాబాద్,జూలై10( ప్రజా సీమ ):**

కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతు న్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

...మిగతా 2 లో...

ప్రజాసీమ

# కాంగ్రెస్ ప్రచారాసభగా రైతు ఆశీర్వాద సభ

ఇదే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు. 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని.. ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం అని రేవంత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను చీల్చారు. ఇతర పార్టీలను కూడా లొంగదీసుకుని లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఎలా అయినా ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ విషయంలో వారు విజయం సాధించడానికి అవకాశం ఉందని రేవంత్ అన్నారు. ఇకపోతే రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్లల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం. కల్వకుంట్ల కుటుంబంలో ఒకరంటే ఒకరికి నమ్మకం లేదు. కుళ్లు, కుతంత్రాలు, కుట్రలతో బయటకు వస్తున్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్లపై పడి తెగ తిరుగుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విషప్రచారం చేశారు. ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.. సలసల మాడిపోతారు. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పారు. ఇప్పుడు పొంగులేటి 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. బీజేపీతో హరీశ్ రావు మంతనాలు జరుపుతున్నారో, లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలి. కారు పార్టీలో ఉంటావో లేదో కేసీఆర్‌పై ఒట్టేసి హరీశ్ రావు చెప్పాలి. తాటిచెట్టంత పెరిగినా ఆయనకు బుర్రలో గుజ్జు లేదు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని కేటీఆర్ చెల్లెలే చెబుతున్నారని తెలిపారు.

# టిఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా

రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. మీ గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీకి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి

పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

# డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి

'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఉఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

# తయారీ రంగానికి తెలంగాణ అత్యంత అనుకూలం

## -రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా జర్మన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## -జర్మనీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో భేటీలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని ప్రతినిధి, ప్రజా సీమ , జూలై 10 :**

తయారీ రంగంలో పరిశ్రమల ఏర్పా టుకు దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అత్యంత అను కూలమని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ దేశ అత్యున్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పెట్టుబడులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. బవేరియన్(జర్మనీ) మినిస్ట్రీ ఆఫ్ ఎకానమిక్ అఫైర్స్, రీజినల్ డెవలప్‌మెంట్ అండ్ ఎనర్జీ వైస్ మినిస్టర్ టోబియాస్ గోత్‌హార్ట్ నేతృత్వంలోని జర్మనీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ భేటీలో 'తెలంగాణ -- జర్మనీ' మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గల అవకాశాలపై చర్చించారు. పారిశ్రామికాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, ఏరో స్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, సెమీకండక్టర్లు, ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ, ఏఐ, డిజిటల్ హెల్త్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, క్లీన్ ఎనర్జీ, జీసీసీలు, ఇండస్ట్రీ 4.ం తదితర రంగాల్లో తెలంగాణలో విస్తృత పెట్టుబడి అవకాశాలు ఉన్నాయన్నారు. అత్యాధునిక సాంకేతికత, పరిశోధన, ఇన్నోవేషన్, స్కిల్లింగ్‌కు ప్రాధాన్యమిస్తూ... ఈ రంగాల్లో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా సమగ్ర ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'తెలంగాణ--జర్మనీ' మధ్య భాగస్వామ్యాన్ని పెట్టుబడులకు మాత్రమే పరిమితం కాకుండా సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాలకూ విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్, హైదరాబాద్‌లో జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, బవేరియా ఆర్థిక శాఖ ఈడీ ఉల్రికే హాఫ్‌మన్, బవేరియా ఇండియా కార్యాలయ ఈడీ జాన్ కొట్టాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందస్తు జన్మదిన వేడుకల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ..

## మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు

**జమ్మికుంట, ప్రజా సీమ జూలై 10..**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తు జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్ కుమార్ వీర అభిమాని మట్ట పవన్ రెడ్డి,ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి పునాది" అనే భావనతో ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, బండి సంజయ్, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు దీర్ఘాయుష్షుతో ఉండాలని, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి,లతో ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బచ్చుల భానుచందర్, అరవింద్ రెడ్డి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు..



# సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉంద ంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకో వాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పవన్ కళ్యాణ్ కు అండ గా బలిజ సేన

## రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న జనసేన అధినేతకు మా మద్దతు

### యర్రంశెట్టి మస్తాన్ రాయలు బలిజ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు



**చిట్వేలి ప్రజా సీమ**

జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రజ లందరికీ ఆయన సేవలు అవసరం ఆయ నకు మద్దతుగా బలిజ సేన ఎప్పుడు అండగా ఉంటుందని బలిజ సేన రాష్ట్ర ఉపా ధ్యక్షులు యర్రం శెట్టి మస్తాన్ రాయలు, వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమా వేశంలో మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతూ రాష్ట్ర ప్రజ లందరూ తమకు సమానమైన అని ఉప ముఖ్య మంత్రి ఒక వైపు చెబుతున్న ఆ మాటలను వక్రీకరించి తప్పుడు విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మాట్లాడుతున్న వారికి ఏదో ఒక రోజు తెలిసొచ్చే విధంగా ప్రజలే బుద్ధి చెబుతారని. మంచి విధానాన్ని తీసుకొని రాష్ట్రాన్ని కులమతాలకు అతీతంగా అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కు రాష్ట్ర బలిజ సేన అండగా ఉంటుందని ఆయన వెంటే మా నడక ఉంటుందని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాల క్రితం అభివృద్ధి అంటే ఏందో రాష్ట్ర ప్రజలు చూశారని కూటమిలో ఉంటూ కూటమి ధర్మాన్ని పాటిస్తూ ముందుకు వెళుతున్న పవన్ కళ్యాణ్ కు ఇలాంటివారు మాట్లాడేందుకు అర్హులు కారన్నారు. ప్రతి మాటకు ఓ అర్థం ఉంటుందని మాట్లాడే విధానాన్ని ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని అలా మాట్లాడే వారికే ఇలా సమాధానం చెబుతున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఉన్న బలిజ కాపు ఒంటరి తెల్లగా మున్నూరు కాపు, ఉపకులాలన్నీ ఏకతాటిపై ఉన్నాయని ఎవరో ఏదో మాట్లాడుతున్నారని ప్రతి మాటను ఒక కులానికి పరిమితం చేసి పవన్ కళ్యాణ్ ను మాట్లాడడం సబబు కాదని తెలియజేశారు. రాష్ట్ర నాయకత్వంపవన్ కళ్యాణ్ వెంట నడుస్తుందని వెల్లడించారు.

# నూతన అధ్యాపకుల చేరికతో బీటీ కళాశాల కళకళ

### - స్వాగతం పలికిన ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి

**మదనపల్లె (ప్రజా సీమ) :**


పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అధ్యాపకుల బదిలీల ప్రక్రియలో భాగంగా నూతనంగా 5 మంది అధ్యాపకులు వచ్చి చేరారు. దీనితో కళాశాలలో అధ్యాపకుల సంఖ్య బాగా పెరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి కళాశాలకు బదిలీపై వచ్చి చేరిన అధ్యాపకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన అధ్యాపకులతో కలసి విద్యార్థుల ప్రవేశాలు పెంచడానికి కృషిచేసి కళాశాల పురోగతికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. కామర్స్ అధ్యా పకురాలు డాక్టర్ వి. కృష్ణవేణి, హార్టికల్చర్ అధ్యాపకులు డాక్టర్ పి. రవీంద్రనాథ్ రెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్, గురుప్రసాద్, రసాయన శాస్త్ర అధ్యాపకులు టి. బాలాజీ, ఎల్. ప్రదీప్ బదిలీపై వచ్చి కళాశాలలో విధుల్లో చేరారు. వారు మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంచి కళాశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు సమావేశంలో అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం. రాఘవరెడ్డి, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ శైలజ సిఎస్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి. చిన్నారెడ్డి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# మూడు నెలలుగా వెలగని వీధి దీపాలు..

### అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**




తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం అనంతంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జానకిపురం కాలనీలో గత మూడు నెలలుగా పలు వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిమయం కావడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారని స్థానికులు తెలిపారు. విషసర్పాలు, వీధి కుక్కల సంచారం పెరిగే అవకాశం ఉండటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంటోందని పేర్కొన్నారు. ఈ సమస్యను గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) దృష్టికి కూడా తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే పాడైన వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డిమాండ్ల సాధనకై కదం తొక్కిన అంగన్వాడీలు

### - సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి- సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్






**మదనపల్లె (ప్రజా సీమ) :**

తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకోసం జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు కదం తొక్కారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, నవచేతన యాప్ రద్దుచేసి, పనిఒత్తిడి తగ్గించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీల జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నమయ్య కలెక్టరేట్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వ హామీ మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్త్ డిపార్ట్మెంట్ నవచేతన యాప్ పని అంగన్వాడీల చేత చేయించడాన్నీ మానుకోవాలని, అంగన్వాడీలకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇవ్వాలని స్థానిక మిషన్ కాంపౌండ్ నందు ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులమ్మ అధ్యక్షతన జరిగిన ధర్నాలో అంగన్వాడీ జిల్లా ఇంచార్జి భాగ్యలక్ష్మి, కోశాధికారి గౌరి ఉపాధ్యక్షులు మధురవాణి, గంగాదేవిలు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పి 11 ఏళ్ళు గడుస్తున్నా ఒక్క రూపాయి పెంచలేదన్నారు. రాష్ట్రంలో వేతనం పెంచి 7 సంవత్సరాలు గడుస్తోందని, ఈ కాలంలో నిత్యవసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్, కరెంట్ బిల్లులు వందల రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. ఇచ్చే రూ. 7 వేల జీవితంలో సెంటరు అద్దెల నిర్వహణకై పెట్టుబడులు పెట్టిడానికే సరిపోతుందన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో తొలగించిన పెద్దాపురం వర్కర్ ఉద్యోగాన్ని తిరిగి ఇవ్వాలని, రాష్ట్ర హైకోర్టు ఆదేశంపై జిల్లా శిశుసంక్షేమ అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపట్టారు. పోరాడి సాధించుకున్న గ్రాడ్యుటి అమలును జిల్లా అధికారులు నిబంధనల పేరుతో, అపాయింట్మెంట్ ఆర్డర్లు లేవనే సాకుతో కార్మికులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వంట కోసం ఇచ్చిన ఇండక్షన్ స్టవ్ వల్ల వచ్చే కరెంటుబిల్లు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. జగ్గంపేట, తాళ్ళరేవు ప్రాంతాలలో ఆయా పోస్టులు ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడంతో పనిభారం మొత్తం టీచర్లపై పడుతుందన్నారు. తక్షణం ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రమోషన్లకు 5 ఏళ్ల సర్వీస్ నిబంధనను తొలగించి స్థానిక ఆయాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లు సకాలంలో అందేలా ఏర్పాట్లు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ పేరుతో గర్భిణీ స్త్రీలను, బాలింతలను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు హరిశర్మ, కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా నిత్యం పనిచేసే అంగన్వాడీ లకు 7ఏళ్ల నుండి వేతనం పెంచాపోవడం సిగ్గుచేటన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విద్యా విధానం వలన ప్రీస్కూల్ పక్కకు పోయి ప్రాథమిక విద్యకు పిల్లలు దూరమవుతున్నారని తెలిపారు. ఐసీడీఎస్ లక్ష్యం మాతా శిషు మరణాల రేటు నియంత్రణలో ఉండాలంటే నాణ్యమైన పౌష్టిహకారం సకాలంలో ఇవ్వాలన్నారు. అంగన్వాడీల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, మున్సిపల్ జిల్లా నాయకులు రామకృష్ణ, విఓఏల నాయకులు రెడ్డెప్ప రెడ్డి విద్యుత్ నాయకులు నారాయణ, ఐద్వా నాయకులు భాగ్యమ్మ, రెడ్డిప్రసన్న సంఘీభావం తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన జేసి వెంటనే అంగన్వాడీల సమస్యలై పీడీతో నేరుగా ఫోన్ లో మాట్లాడారు. జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు భూకైలేశ్వరి, శ్రీవాణి, అపర్ణ, విజయ సిద్ధమ్మ, వాణి కుమారి, రాధిక, శంకరమ్మ జిల్లా వ్యాప్తంగా 2,000 మందికిపైగా అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# మటన్ షాపుల్లో పైసా వసూల్,,

## మున్సిపాలిటీ వేలంపాట నిబంధనలు గాలికి

## అక్రమ వసూళ్లదారుపై చర్యలు ఎప్పుడు?


**రాజంపేట, ప్రజా సీమ**



రాజంపేట పట్టణంలోని మటన్ షాపుల వద్ద వారానికి రూ. 200 చొప్పున అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. పెద్ద దుకాణమా... చిన్న దుకాణమా... అనే తేడా లేకుండా ఎలాంటి రసీదు ఇవ్వకుండా ప్రతి వారం .200 రూపాయలు వసూలు చేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. ఇటీవల మున్సిపాలిటీ డైలీ గేటును రద్దు చేసింది. మరి ఇప్పుడు ఈ డబ్బులు ఎవరు వసూలు చేస్తున్నారు, ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయనీ, ఎటువంటి నిబంధనలు లేకుండా ఇష్టారాజ్యంగా భారీగా వసూలు చేస్తున్న వారు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ రద్దు చేసిన తర్వాత కూడా ఈ వసూళ్లు కొనసాగడం వెనుక ఉన్న మర్మం ఏమిటని, అధికారుల మౌన సమ్మతమేనా, లేక అక్రమంగా జరుగుతున్న దందానా అనేది అర్థం కావడం లేదు. అసలు రసీదు లేకుండా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడానికి అనుమతి ఇచ్చింది ఎవరు, సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మటన్ షాపుల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. చట్టం అందరికీ ఒకటే అయితే... ఈ అక్రమ వసూళ్లపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని పలువు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో పలు సాగునీటి పథకాల రూపకల్పకుడు నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్

## -నేడు ఆయన జయంతి... తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవం




తెలంగాణ నీటిపారుదల పితామహుడిగానూ, తెలంగాణ ఆర్థర్ కాటన్గా అభివర్ణించబడిన నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ హైదరాబాదుకు చెందిన ఇంజనీరు. అప్పటి హైదరాబాదు రాజ్యంలో అనేక భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను రూపకల్పన చేసి, నిర్మించాడు. హైదరాబాదు ప్రజలకు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్గా పరిచితుడైన ఈయన అసలు పేరు మీర్ అహ్మద్ అలీ. 1877 జూలై 11న హైదరాబాదులో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. తండ్రి మీర్ వాహిద్ అలీ, హైదరాబాదు రాజ్యంలో భారత ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేందుకు నియమించబడిన కార్యాలయం, 'ధఫ్తర్-ఎ-ముల్కీ'లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తుండేవారు. మీర్ అహ్మద్ అలీ హైదరాబాదు, అబిడ్స్లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్లో, మద్రసా ఆలీయాలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశాడు. అక్కడ ఇంగ్లీషుతో పాటు లాటిన్ భాషను కూడా నేర్చుకొన్నాడు. ఆ తర్వాత నిజాం కళాశాలలో చేరి నాలుగేండ్లు ఉన్నత విద్యను అభ్యసించాడు. 1896లో నిజాం ప్రభుత్వపు ఉపకార వేతనంతో ఇంగ్లండులో ప్రఖ్యాతి గాంచిన కూపర్స్ హిల్ లో ఉన్న రాయల్ ఇండియన్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరి, సివిల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాడు. కూపర్స్ హిల్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రతిభావంతుడైన విద్యార్థిగా తన తరగతిలో ప్రథముడిగా నిలిచి అనేక స్కాలర్షిప్పులను అందుకున్నాడు. 1899లో ఇంగ్లండు నుండి తిరిగి వచ్చి, అదే సంవత్సరం హైదరాబాదు ప్రభుత్వ ప్రజాపనుల విభాగంలో (పీడబ్ల్యూడీ) లో సహాయ ఇంజనీరుగా చేరాడు. 1913లో నిజాం ప్రభుత్వ ప్రజాపనులు, టెలిఫోన్ శాఖల కార్యదర్శి అయ్యాడు. అంచెలంచెలుగా ఎదిగి చీఫ్ ఇంజనీరయ్యాడు. 1886లో ఈ పదవి సృష్టించిన తర్వాత చీఫ్ ఇంజినీరైన మొట్టమొదటి భారతీయుడు అలీ నవాజ్ జంగే. ఆ తర్వాత 1918లో చీఫ్ ఇంజనీరు సెక్రటరీగా పదోన్నతి పొంది పదవీ విరమణ చేశాడు. తర్వాత కూడా హైదరాబాదు ప్రభుత్వానికి, భారత ప్రభుత్వానికి సాంకేతిక సేవలు అందించాడు. 1929లో బొంబాయి ప్రెసిడెన్సీ ప్రభుత్వం ఈయన్ను మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో కలిసి సుక్కూరు బారేజి యొక్క ఆర్థిక, సాంకేతిక అంశాలపై నివేదిక తయారుచేసేందుకు ఆహ్వానించింది. బొంబాయి ప్రభుత్వం ఈయన కృషిని తగువిధంగా గుర్తింపు ఇచ్చింది. ఆయన తెలంగాణ చరిత్రలో ప్రజలెన్నడూ మరువలేని నిర్మాణాలను చేపట్టారు. హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్, జూబ్లీహాల్ తదితర ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారు. 1938లో భారత జాతీయ కాంగ్రెస్ ప్రణాళికా సంఘం జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ ప్రణాళికా సంఘం 'సాగునీరు, నదుల మళ్లింపు' తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఆ ఉపసంఘానికి అలీ నవాజ్ జంగ్ అధ్యక్షుడిగా నియమితులు కావడం ఆయన ప్రతిభకు నిదర్శనం. నేడు మనం గొప్పగా చెప్పుకొనే నిజాం సాగర్, వైరా, పాలేరు, పోచంపాడు, నందికొండ, భీమ, పెన్గంగ, ఇచ్చంపల్లి, లోయర్ మనేరు తదితర ప్రాజెక్టులు ఆయన రూపకల్పన చేసినవి లేదా నిర్మించినవే. అలాగే.. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనం, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి భవనం వంటివి భవన నిర్మాణ రంగంలో ఆయన ప్రతిభకు నిలువెత్తు నిదర్శనాలు అనడం అతిశయోక్తి కాదు. అలీ నవాజ్ జంగ్ 1949 డిసెంబరు 6న హైదరాబాదులో మరణించాడు. ఈయన అంతిమయాత్రకు అనేక మంది ప్రముఖులతో పాటు నిజాం నవాబు కూడా హాజరయ్యాడు. రాజగోపాలాచారి సంతాప సందేశాన్ని పంపించాడు. 2014లో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, అలీ నవాజ్ జంగ్ బహదూర్ పుట్టిన రోజైన జూలై 11ను తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవంగా ప్రకటించి, ఆయన జయంత్యుత్సవాలను ఎర్రమంజిల్ లోని జలసౌధలో ఘనంగా జరుపుకున్నారు

ప్రజాసీమ

# ఉర్దూ పాఠశాలను పునః ప్రారంభించండి

## కమిషనర్, ఎంఈఓ లకు కాంగ్రెస్ పార్టీ నేతల వినతి

కడప,( ప్రజా సీమ):




నగరంలోని గుర్రాలగడ్డ, బ్రాహ్మణ వీధిలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ శుక్రవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భవాని ప్రసాద్, కడప మండల విద్యాశాఖ అధికారి రఫీక్ అహ్మద్ లకు వేర్వేరుగా సమర్పించిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. సుమారు 40 ఏళ్ల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల వేల మంది విద్యార్థులకు విద్యాబోధన అవకాశం కల్పించిందన్నారు. అయితే ఇటీవల ఉపాధ్యాయుల నియామకం, పాఠశాల నిర్వహణ లోపాలు ఇతర సమస్యలతో పాఠశాల లో విద్యార్థులు తగినంత మంది లేరని సదరు పాఠశాలను అధికారులు తాత్కాలికంగా మూసి వేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కగా చదువుకునే అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం ఓ వైపు ప్రచారం చేయడం, అందుకు విరుద్ధంగా ఉర్దూ పాఠశాలను మూసివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. స్థానిక గుర్రాలగడ్డ ప్రాంతం ప్రభుత్వ గుర్తింపు పొందిన మురికివాడగా పేర్కొన్నారు. అక్కడ నిరుపేద ముస్లింలు నివసిస్తున్నారని వారికి ప్రభుత్వ ఉర్దూ పాఠశాల మినహా ఇతర పాఠశాలల్లో చదివే ఆర్థిక శక్తి లేదన్నారు. ఈ పాఠశాల మూసివేతతో అక్కడ చదువుకునే పిల్లలు చదువు మానేసి బాల కార్మికులుగా వివిధ పనుల్లో వెళు చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వెంటనే పాఠశాలను పునః ప్రారంభిస్తే పేద పిల్లలు విద్యావంతులవుతారని వారు కోరారు. ప్రభుత్వం పాఠశాలలను కుంటి సాకులతో మూసివేయడం సబబు కాదన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివే శక్తి అక్కడి విద్యార్థుల కు లేదన్నారు. నిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం పై అధికారులు వెంటనే దృష్టి సారించాలని కోరారు. లేదంటే ఈ విద్యా సంవత్సరం పూర్తిగా విద్యార్థులు నష్టపోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధికారులను కలిసిన వారిలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు హమీద్, రఫీ ఖాన్ తదితరులు ఉన్నారు.

# మిట్స్ పీ.హెచ్.డి ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల

## - యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి వివిధ విభాగాల్లో పీ.హెచ్.డి ప్రవేశాల కోసం జూలై 5న నిర్వహించిన ప్రవేశ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు మొత్తం 133 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 89 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు తెలిపారు.పరీక్షను పూర్తిగా పారదర్శకంగా,నిష్పాక్షికంగా,క్రమశిక్షణతో నిర్వహించడంతో పాటు అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు.పరిశోధనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ అత్యాధునిక ప్రయోగశాలలు,అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం,జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధనా సంస్థలు మరియు పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పరిశోధకులకు విశిష్ట అవకాశాలను అందిస్తోందని ఉపకులపతి తెలిపారు.పరిశోధనలో నాణ్యత,నవీనతకు ప్రాముఖ్యతనిస్తూ ప్రపంచస్థాయి పరిశోధన వాతావరణాన్ని యూనివర్సిటీ కల్పిస్తోందని ఆయన తెలిపారు.ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించి,వారి విద్యార్హతలు,పరిశోధనా సామర్థ్యం,ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గేట్ లేదా యూజీసీ–నెట్ అర్హత (వాలిడ్ స్కోర్ కార్డు) కలిగిన అభ్యర్థులు ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపుతో నేరుగా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండి డి) విభాగాన్ని సంప్రదించి,పీహెచ్.డి ప్రవేశ ప్రక్రియలో పాల్గొనవచ్చని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,అసోసియేట్ డీన్ (పీహెచ్.డి ప్రోగ్రామ్స్) డాక్టర్ ఎన్.నంద కుమార్ రెడ్డి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సాయి కుమార్ పాల్గొన్నారు.




# సొంత నిధులతో స్మశాన వాటికను జేసీబీ తో పరిశుభ్రం చేయించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజా సీమ)

రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం పిట్లావారిపల్లి అరుంధతివాడ గ్రామస్తుల విన్నపం మేరకు సొంత నిధులు తో జెసిబి ని ఏర్పాటు చేసి స్మశాన వాటికను పరిశుభ్రం చేయించిన వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్తులు వైస్ ఎంపీపీ రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# 107 పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి.

## సర్ కార్యక్రమం ద్వారా ఎన్యూమరేషన్ పత్రాలను ఎలా పూరించాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన.

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

కోడూరు మండల పరిధిలోని ఉప్పరపల్లి 107 పోలింగ్ కేంద్రం ముందు శుక్రవారం సర్ కార్యక్రమంలో భాగంగా వైసిపి పార్టీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి లు పర్యటించి ఆ పోలింగ్ కేంద్రంలోని ఓటర్లకు సర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్ కార్యక్రమం ద్వారా ఉప్పర పల్లి గ్రామపంచాయతీలో గత కొద్దిరోజులుగా సర్ కార్యక్రమం లో భాగంగా ఓటర్లకు సర్ కార్యక్రమం ఏ విధంగా ఓటర్లకు ఉపయోగపడుతుంది అలాగే ఎన్యుమరేషన్ పత్రాలు ద్వారా ఎలా వారి యొక్క వ్యక్తిగత ఓట్లను ఎలా పునరుద్ధరించుకోవాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించి పూరించినటువంటి పత్రాలను బి ఎల్ ఓ లకు అందజేసి అంతర్జాలం ద్వారా నమోదు చేయించి వారు ఓటును పునరుద్ధరించుకొని తద్వారా ఓటును రానటువంటి ఎన్నికలలో ఉపయోగించుకునే విధంగా ఉండాలని తెలియపరచడం జరిగిందన్నారు అంతే కాకుండా ఓటర్లకు అవగాహన కల్పించి తమ ఓటు హక్కును కాపాడుకునే విధంగా మేమంతా సటమిష్టిగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ లు బి ఎల్ ఓ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు





# మాధవరంలో ఘనంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం పుట్టినరోజు వేడుకలు

## భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న టిడిపి నేతలు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి నెల్లూరు ముద్దుబిడ్డ ఆనం రామ నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి టిడిపి నేతలు సంబరాలు జరుపు కున్నారు మండలంలోని మాధవరం, 1 గ్రామం, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు స్వగృహంలో శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి (77) వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి ఎంతో కృషి చేశారని ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని సందర్భంగా భారీగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని ఆయన పనితీరు ఒక లెజెండ్ అని వయసు పైబడిన నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల్లో పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషి పట్టుదల పార్టీ కార్యకర్తల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షులు, దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్, టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ, ముస్లిం మైనారిటీ మండల మైనారిటీ అధ్యక్షురాలు, కమల్ బి, ఐటిడిపి టిడిపి మండల అధ్యక్షుడు హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# పాశంవారిపల్లెలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన

## - హాజరైన సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్,డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి

మదనపల్లె (ప్రజా సీమ) :

మండలంలోని పెంచుపాడు పంచాయతీ పరిధిలోని పాశంవారిపల్లెలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మరియు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమీక్షించి,స్థానిక బిఎల్ఏలతో మాట్లాడారు.ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతోపాటు,ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్థవంతంగా సేవలు అందించాలని కోరారు.సమయం 4 రోజులు మాత్రమే ఉన్నందున డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపులు వంటి అంశాల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా వ్రాశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,వివిధ ఫారాల గురించి వివరించి,ఓటు తొలగించడానికి ఏదైనా నోటీసు ఇస్తే వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దండు శేఖర్ రెడ్డి,మండల పార్టీ కన్వీనర్ కరుణాకర్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి కోటూరు ఈశ్వర్,నాయకులు మజ్జిగ కేశవ యాదవ్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,బయ్యారెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,నల్లచెరువు బాషా,శంకర నాయక్,ఫయాజ్,ఆదినారాయణ,శంకర,శ్రీనివాసులు,సుధాకర,జయరాం తదితరులు పాల్గొన్నారు.





# అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి

## - వైసీపీ నాయకుడు కొత్తపల్లి నాగార్జున నాయుడు ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :



పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అని మదనపల్లి నియోజకవర్గం, కొత్తపల్లికి చెందిన వైయస్ఆర్సిపి నేత కొత్త పల్లి నాగార్జున నాయుడు పేర్కొన్నాడు. గురు వారం రాత్రి మదనపల్లెలో వివాహ వేడు కకు హాజరైన మంత్రి పెద్దిరెడ్డిని వైకాపా సమన్వ యకర్త నిస్సార్ అహ్మదుతోపాటు మర్యాద పూర్వకంగా కలువగా నాగార్జున నాయు డుని శాలువాతో సత్కరించి ఆప్యా యంగా పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో పెద్దిరెడ్డి కుటుం బానికి అత్యంత ప్రజాదరణ ఉంద న్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలకి అత్యంత విలువ నిస్తారని తెలిపారు.నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం వారి నైజం అని కొనియాడారు.అటువంటి నాయకుల సారధ్యంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు.పెద్దిరెడ్డిని కలుసుకోవడం తనకు ఎప్పుడు ప్రత్యేకమేనని,ఆయన సూచనలు తనకు రాజకీయంగా ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.

# సందడిగా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ జన్మదిన వేడుకలు

## - పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో కేక్ కటింగ్,సన్మానం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లి కోర్టు లైసెన్ ఆఫీసర్,హెడ్ కానిస్టేబుల్ గల్లా సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా రాత్రి చిప్పిలి చిట్టి అన్నవరంలోని కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించి,శాలవులతో ఘనంగా సత్కరించారు.30 సంవత్సరాలపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ,నేరాలు అదుపు,శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా చలపతి తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, నిత్యం సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో జీవించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆరేటి వాసు,బివైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్,శీన నాయక్,సాయి శేఖర్ రెడ్డి,లారీ ఓనర్ రఫీ,జెసిబి మధుసూదన్ రెడ్డి,మోహన,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# వేమన సతీష్ నూతన గృహప్రవేశం

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి,మోహన్ రెడ్డి

## సింగల్ విండో చైర్మన్ దశరథ నాయుడు

సిద్ధవటం ప్రజా సీమ

టిడిపి సీనియర్ నాయకులు ఎన్ఆర్ఐ వేమన సతీష్ ఆహ్వానం మేరకు రాజంపేట మండలం, కూచివారిపల్లె , విద్యుత్ నగర్ లో నూతనంగా నిర్మించుకున్న తన నివాసానికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన స్టేట్ కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమానికి స్టేట్ దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు సిద్ధవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సిద్ధవటం మండల ఐటీడీపీ అధ్యక్షులు హరి ప్రసాద్ గారు మొదలగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన సతీష్ ఎక్కడ ఉన్నా టిడిపి పార్టీకి అంకితభావంతో కృషి చేస్తూ వారి వంతు సాయం ఎల్లప్పుడూ చేస్తూనే ఉంటున్నారని నూతనంగా నిర్మించుకున్న గృహంలో శుక్రవారం ఉదయం గృహప్రవేశం చేస్తూ సత్యనారాయణ వ్రతం వంటి దైవ కార్యక్రమాలను నిర్వహించి శాస్త్రోక్తంగా ఇంటిలో ప్రవేశించారని వారికి ఆ భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని అదేవిధంగా వారు తెలుగుదేశం పార్టీలో మరింత చురుకుగా పాల్గొంటూ మంచి పదవులను అలంకరించ గలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు





# మాజీ సైనికుల సమస్యలను పరిష్కారానికి చొరవ చూపండి

- రాష్ట్ర మంత్రులు మండిపల్లి,అనితలకు అభ్యర్థన - డిఫెన్స్ వెటరన్స్ ఆర్గనైజేషన్ ఏపీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు





మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి నందు గతంలో మాజీ సైనికుల కోసం భూమి ప్రభుత్వ అంచనా మేరకు మదనపల్లె సబ్ కలెక్టరు 6 సెంట్లు స్థలానికి సెంటు రూ.48 ప్రకారము మొత్తం రూ. 288 చలాన ద్వారా మదనపల్లె ఖజానాలో చెల్లించడం జరిగిందని డిఫెన్స్ వెటరన్స్ ఆర్గనైజేషన్ ఏపి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు తెలిపారు.ఈ స్థలంలో అసోసియేషన్ సొంత నిధులు,ఇతరుల ఆర్థిక సహాయంతో ఒక సమావేశపు గది,కొన్ని రూములు నిర్మించుకోవడం, సైనిక భవన్ నిర్మాణానికైన ఖర్చుల ఋణ భారము నుండి విముక్తి పొందుటకు కొన్ని రూములు లీజుకు యివ్వడం జరిగిందని,దీనిపై మదనపల్లె రెవిన్యూ సిబ్బంది 1993లో అసోసియేషన్ ప్రభుత్వ నియమాలు ఉల్లఘించి భవన నిర్మాణం చేసి లీజుకు యిచ్చారని,సైనిక భవనాన్ని రెవిన్యూ సిబ్బంది, అసోసియేషన్ నుండి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అసోసియేషన్ చివరి ప్రయత్నంగా సుప్రిం కోర్టును ఆశ్రయించగా సుప్రీంకోర్టు అసోసియేషన్ అనుకూలంగా స్టే ఆర్డర్ యిచ్చి,చిత్తూరు లోక్ ఆదాలత్ ద్వారా రాజీమార్గంలో సైనిక భవన్ సమస్యను పరిష్కరించుకోమని రెవిన్యూ సిబ్బంది,అసోసియేషన్ కు సూచించడం జరిగిందని,అయితే గత నెల 20 మరియు 30వ తేదిన జరిగిన లోక్ అదాలత్ లకు తాము వెళ్లిన రెవిన్యూ అధికారులు హాజరు కాలేదని కంచర్ల శ్రీనివాసులు తెలిపారు.ఈ విషయంపైన మాజీ సైనికులకు న్యాయం చేయాలని కోరుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి,హోమ్ మంత్రి వంగలపూడి అనితలను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేశారు.మదనపల్లె పట్టణంలో 600 మంది మాజీ సైనికులు,పట్టణ పరిసర మండలాలో సైన్యంలో పనిచేస్తున్న వారు వున్నారని,కావున ప్రభుత్వం మాజీ సైనికుల సమస్యను అర్థం చేసుకొని మానవతా ధృక్పథంతో సైనిక భవనాన్ని సుప్రీం కోర్టు సూచన మేరకు రాజీ మార్గంలో అప్పగించాలని కోరారు.అదేవిధంగా మదనపల్లె మండలంలో 14 ఏళ్లక్రితం 60 మందికి రెవిన్యూ అధికారులు ఇంటి పట్టాలు మంజూరు చేశారని,అయితే అవి పద్దతిగా లేవని రద్దు చేశారని,ఆ పట్టాలను యధావిధిగా కొనసాగించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రాటకొండ మధుబాబు పాల్గొన్నారు.

# బ్యాంకులలో గోల్డ్ అప్రైజర్లుగా విశ్వబ్రాహ్మణుకే అవకాశమివ్వాలి

- విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తాం

- కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ అచారి





మదనపల్లె (ప్రజా సీమ) :

బంగారు రుణాల కోసం బంగారం నాణ్యత,విలువ పరిశీలించే వ్యక్తి బంగారం మూల్యాంక నాధికారి,గోల్డ్ అప్రైజర్లుగా కేవలం విశ్వ బ్రాహ్మణులు లేదా స్వర్ణకారులను మాత్రమే నియమించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర్ణకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో కొన్ని ప్రయివేటు సంస్థలు గోల్డ్ అప్రైజర్లకు రెండు రోజులు శిక్షణ అందించి,మూడవ రోజు సర్టిఫికెట్ ఇచ్చి బ్యాంకుల్లో గోల్డ్ అప్రైజర్ గా ఉద్యోగంలో చేరవచ్చునంటు ప్రకటనలు ఇవ్వడం,బ్యాంకులు సైతం స్వర్ణకారులను కాకుండా అవగాహన లేని నిర్ధారణ చేసే పరిణతి చెందని వారిని గోల్డ్ అప్రైజర్ గా నియమించడం వలన,బ్యాంకులు సైతం పలు చోట్ల నకిలీ బంగారుకు రుణాలను ఇచ్చి మోసపోయిన సంఘటనలు వెలుగు చుసిన ఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో బంగారాన్ని గుర్తించడంలో ప్రావీణ్యం కలిగిన స్వర్ణకారులు సంఘం లేదా విశ్వ బ్రాహ్మణ సంఘం సిపారస్సు చేసిన వారిని మాత్రమే గోల్డ్ అప్రైజర్ గా నియమించుకోవాలని కోరారు.తరతరాలుగా స్వర్ణ కారవృత్తిని మాత్రమే కొనసాగిస్తున్న స్వర్ణకారులు,విశ్వ బ్రాహ్మణుల ఉనికిని ప్రమాదకరంగా బ్యాంకర్లు నిర్ణయం తీసుకోవడాన్ని తప్పు పట్టారు.అఖిల భారత విశ్వకర్మ మహాసభ గౌరవ సలహాదారులు లింగాల యుగంధర్ ఆచారి మాట్లాడుతూ స్వర్ణకార వృత్తికి సంబంధంలేని వారిని బ్యాంకుల్లో అప్రైజర్లుగా నియమించడాన్ని ఆక్షేపించారు.ఇది వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ద్రోహం చేయడమేనని పేర్కొన్నారు.స్వల్ప వ్యవధిలో బంగారాన్ని గుర్తించే ప్రతిభ సాధ్యం కాదని ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు కూడా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.కాగా ఈ అంశంపైన అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి డా.అప్పినపల్లి భాస్కరాచారి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారితోపాటు 25 మంది ప్రభుత్వ అప్రైజర్లు హాజరయ్యారు.దీనిపై కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ అచారి స్పందిస్తూ త్వరలో జరగబోవు కార్పొరేషన్ రాష్ట్రస్థాయి సమావేశంలో చైర్మన్ మరియు ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలిపారు.అంతే కాకుండా స్వర్ణకారులకు 50 ఏళ్లకే పెన్షన్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,అర్హులైన స్వర్ణకారులకు ఇంటి పట్టాలు,నివాస గృహాలు మంజూరు కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో రామకృష్ణ అచారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రేవంత్ ఆచారి, కార్యదర్శి విశ్వ రూపచారి,జయేంద్రాచారి, దిలీప్, మంజునాథ ఆచారి,భవాని ప్రసాద్,పి.ఎల్ ప్రసాదాచారి, విశ్వనాథ్,కుమార్, లోకేష్,రవీంద్ర చారి,శేషు, నవీన్, కార్తీక్,మంజు,లోకేష్,రాజాచారిలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో అట్టహాసంగా విజయభారతి క్రికెట్ అకాడమీ ప్రారంభం

- హాజరైన పసుపులేటి చలపతి,ప్రముఖులు

- అతిథులకు స్వాగతం పలికిన డాక్టర్ ఎన్.సేతు

మదనపల్లె (ప్రజా సీమ) :

యువ క్రికెటర్లలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారికి నాణ్యమైన శిక్షణ అందించాలనే సంకల్పంతో విజయభారతి క్రికెట్ అకాడమీని శుక్రవారం కురవంకలో లాంఛనంగా ప్రారంభించారు.విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,ప్రిన్సిపాల్ నిశ్చిత సేతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,బిజెపి జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,బిజెపి యువ నేత బండి ఆనంద్,ప్రముఖ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరై అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి వారికి నాణ్యమైన శిక్షణ అందించేందుకు పట్టణంలో విజయభారతి క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ అకాడమీ ద్వారా భవిష్యత్తులో మదనపల్లె నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.నాణ్యమైన విద్యాబోధన అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే కాకుండా,యువతను క్రీడలలో ప్రోత్సహిస్తున్న విజయభారతి పాఠశాల చైర్మన్ ఎన్.సేతుకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సేతు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడకు అత్యంత ఆదరణ ఉందన్నారు.అన్నమయ్య జిల్లా గ్రామీణ ప్రాంత యువతలో దాగిఉన్న క్రికెట్ సామర్థ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో విజయభారతి క్రికెట్ అకాడమీ ప్రారంభించడం జరిగిందని,ఈ అవకాశాన్ని విద్యార్థులు,యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా అకాడమీ ప్రారంభోత్సవానికి తమ ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సాయి శేఖర్ రెడ్డి,విష్ణుచైతన్య,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం రహదారులను ఆక్రమించడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలివేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి

అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

కోడూరు పట్టణంలో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయడమే లక్ష్యంగా, కోడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ , కోడూరు సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారికి ఇరువైపులా ఆక్రమించి నిలిపిన తోపుడు బండ్లు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించారు. అలాగే, రహదారులపై అక్రమ ఆక్రమణలు చేయకుండా ఉండాలని వ్యాపారులు, తోపుడు బండి యజమానులు మరియు వాహనదారులకు సూచనలు చేశారు.ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలిపివేయాలని, రహదారులను ఆక్రమించరాదని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రహదారులను ఆక్రమించడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలిపివేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.





ప్రజాసీమ

# ఓటర్లు అలర్ట్ కండి




**ఎన్యూమరేషన్ పత్రాలు సబ్మిట్ చేశారా..? - లేదంటే త్వరపడండి**

**ఎన్యూమరేషన్ పత్రాలు సబ్మిట్ చేయడానికి 5 రోజులే గడువు**

**ఈ నెల 14లోగా సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే ముప్పు**

**ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే వెంటనే బీఎల్‌వోను సంప్రదించండి**

**పూర్తి చేసిన ఎన్యూమరేషన్ పత్రాలు ఆలోగా బీఎల్‌వోలకు సమర్పించకపోతే మీ ఓటు హక్కు కోల్పోతారు**

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఓటర్ల జాబితాలో మీ పేరు కొనసాగాలా..? అయితే వెంటనే అప్రమత్తమవ్వాలని అధికారులు పేర్కొంటున్నారు. మీ వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పత్రాలను (ఈఎఫ్) బీఎల్‌వోలకు వెనక్కి ఇవ్వడానికి ఇక ఆరు రోజులే గడువు ఉందని చెబుతున్నారు. అంటే ఈ నెల 14వ తేదీయే తుదిగడువని పేర్కొంటున్నారు. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ పత్రాలు ఆలోగా బీఎల్ వోలకు సమర్పించకపోతే మీ ఓటుహక్కు కోల్పోతారని హెచ్చరిస్తున్నారు. ఈ నెల 21న ఎన్నికల సంఘం విడుదల చేసే ముసాయిదా జాబితాలో మీ పేరుండదని ఆ తర్వాత ఓటు హక్కు పొందాలంటే చాలా కష్టమని వివరిస్తున్నారు. పశ్చిమబెంగాల్, బిహార్ లాంటి రాష్ట్రాల్లో లక్షల మంది ఇలా ఓటు హక్కు కోల్పోయారని అందుకే ఆలస్యం చేయకుండా వెంటనే మీ ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు నింపి బీఎల్‌వోలకు ఇవ్వాలని చెబుతున్నారు. ఇప్పటికీ ఎన్యూమరేషన్ పత్రాలు మీకు అందకపోతే https://voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి లేదా ఈసీఐ నెట్ యాప్‌లోకి వెళ్లి పొందొచ్చని తెలియజేస్తున్నారు. ఆన్‌లైన్‌లోనే వాటిని సమర్పించొచ్చని పేర్కొంటున్నారు. లేదా మీ ప్రాంత బూత్ స్థాయి అధికారిని (బీఎల్‌వో) సంప్రదించి ఎన్యూమరేషన్ పత్రం తీసుకోవాలని అంటున్నారు. మీ బీఎల్‌వో ఫోన్ నంబర్ స్థానిక పోలింగ్ కేంద్రంలో లేదా ఈసీఐనెట్ మొబైల్ యాప్‌లో, సీఈవో ఆంధ్రా వెబ్‌సైట్‌లో ఉంటుందని సూచిస్తున్నారు.

**రసీదు భద్రపరుచుకోవడం మరిచిపోవద్దు**

2002 నాటి ఓటర్ల జాబితా ప్రాతిపదికన ప్రస్తుత ఓటర్ల జాబితా పరిశీలించి లింక్ చేస్తున్నారు. 2002 నాటి జాబితాలో మీ పేరుంటే ఆ వివరాలు ఎన్యూమరేషన్ ఫాంలో ఫిల్ చేయాల్సి ఉంటుంది. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోతే మీ తల్లిదండ్రులు లేదా భర్త/భార్య లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు ఎంటర్ చేయాలి. వీటితో పాటు మీ పుట్టినతేదీ, ఆధార్, సెల్?ఫోన్ నంబర్, తండ్రి/సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/భర్త పేరు, వారి ఎపిక్ నంబర్ (అందుబాటులో ఉంటే) వివరాలన్నీ నింపి, కొత్త కలర్ ఫొటోలు అతికించి బీఎల్‌వోకివ్వాలి. రెండు ఫాంలలో ఒకదాని పై బీఎల్‌వో సంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని తప్పనిసరిగా భద్రపరుచుకోవాలి. 2002 నాటి ఓటర్ల జాబితా, ప్రస్తుత జాబితా రెండూ https://voters.eci.gov.in వెబ్‌సైట్‌లో, సీఈవో ఆంధ్ర వెబ్‌సైట్‌లో, ఈసీఐ నెట్ యాప్‌లో ఉన్నాయి. బీఎల్‌వోల వద్ద, రాజకీయ పార్టీలకు చెందిన బూత్‌స్థాయి ఏజెంట్ల (బీఎల్‌ఏ) దగ్గరా ఉంటాయి. ఇప్పటి వరకూ ఏపీ వ్యాప్తంగా 2,88,28,419 మంది ఎన్యూమరేషన్ పత్రాల (ఈఎఫ్) డిజిటలైజేషన్ మాత్రమే పూర్తయ్యింది. ఇంకా 1,26,63,972 ఓటర్ల పత్రాల డిజిటిలైజేషన్ పూర్తి చేయాలి. మరో 1,35,303 మందికి ఇప్పటి వరకూ ఎన్యూమరేషన్ పత్రాలు అందలేదు. ఇవన్నీ చేయడానికి ఆరు రోజులే సమయముంది. అందుకే ఇప్పటి వరకూ నింపిన ఎన్యూమరేషన్ పత్రాలు వెనక్కి ఇవ్వని ఓటర్లు వెంటనే ఇచ్చేయాలి. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 46,397 మంది బీఎల్‌వోలు ఉన్నారు. వీరు రోజుకు సగటున 21.10 లక్షల చొప్పున ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘం పోర్టల్‌లో అప్‌లోడ్ చేయగలిగితేనే నిర్దేశిత గడువులోగా డిజిటలైజేషన్ పూర్తవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 4,16,27,694 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో ఇప్పటి వరకూ 4,14,92,391 (99.67 శాతం) మందికి ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ పూర్తైంది. పంపిణీ అయినవాటిలో 69.25 శాతం మేర డిజిటలైజేషన్ జరిగింది. ఇంకా 30.75 శాతం మంది ఓటర్ల ఎన్యూమరేషన్ పత్రాల డిజిటలైజేషన్ ఆరు రోజుల్లో జరగాలి...

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా..? జనావాసాల్లో ఇటుక బట్టీలు

**పొగ, దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు**

**పర్యావరణ నిబంధనల అమలు పై ప్రశ్నలు**

**పొగ,దుమ్ముతో అల్లాడుతున్న జనం**

**అధికారుల చర్యలు ఎక్కడ**

**అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట మండలంలోని కోట పరిసర ప్రాంతాల్లో జనావాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా..విచ్చలవిడిగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీల వల్ల గ్రామ ప్రజలు, వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బట్టీల నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ, దుమ్ము కారణంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చుట్టు పక్కల ఉన్న వ్యవసాయ పంటలపైనా బూడిద పేరుకుపోయి ప్రతికూల ప్రభావం పడుతోందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించకుండా జనావాసాలకు సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహించడం వల్ల ప్రజల జీవనం దుర్భరంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఇటుక బట్టీల పై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు...




## మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై విద్యార్థులకు అవగాహన

**సైబర్ నేరాల నుంచి రక్షణకు జాగ్రత్తలు వివరించిన పోలీసులు**

**రోడ్డు భద్రతా నిబంధనల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.**

**మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ పై చైతన్య సదస్సులు.**

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచనలు.**

**ప్రజా సీమ ప్రతినిధి - నాయుడుపేట**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు., ఐపిఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సభలు, విద్యా సంస్థలు మరియు వివిధ ప్రజా వేదికల ద్వారా ప్రజలు, విద్యార్థులు మరియు యువతకు సమాజ భద్రతకు సంబంధించిన కీలక అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నాయుడుపేట ఎపి.ఎస్. డబ్ల్యూ. ఆర్.ఎస్ లోని ఇంటర్మీడియట్ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజా, ఇతర మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యం, విద్యా భవిష్యత్తు మరియు కుటుంబాల పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియజేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ..గుర్తు తెలియని లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు మరియు సోషల్ మీడియా మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాల పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. యువత రహదారుల పై బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు తెలిపారు. మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ మరియు మహిళల పై జరిగే నేరాల విషయంలో చట్టపరమైన రక్షణల గురించి ప్రజలకు వివరించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని అలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులు, యువత మరియు గ్రామస్థులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని మాదక ద్రవ్యాలు, సైబర్ మోసాలు మరియు ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు...







## ఎమ్మెల్యే సహకారంతో ఇనుగుంట ఎస్సీ కాలనీకు బస్సు సౌకర్యం

**ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు**

**టిడిపి యువ నాయకుడు కాటూరు.ఫణీందర్ రెడ్డి**

**ప్రజా సీమ ప్రతినిధి - ఓజిలి**

తిరుపతి జిల్లా ఓజిలి మండల పరిధిలోని ఇనుగుంట ఎస్సీ కాలనీ హరిజనవాడ, అరుందతీయ వాడకు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల.విజయశ్రీ, మాజీ ఎంపీ నెలల.సుబ్రహ్మణ్యంల సహకారంతో బస్సు సౌకర్యం కల్పించినట్లు టిడిపి యువ నేత కాటూరు.ఫణీందర్ రెడ్డి తెలియజేశారు. ఇనుగుంట ఎస్సీ కాలనీ వద్ద శుక్రవారం గూడూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సును కాటూరు.ఫణీందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గూడూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఇనుగుంట గ్రామం వరకు మాత్రమే నడిచేది. 120 కుటుంబాలు ఉన్న ఎస్సీ కాలనీకు బస్సు సౌకర్యం లేక అనేక విధాలుగా ఇబ్బందులు పడేవారు. దీంతో కూడూరు ఆర్టీసీ అధికారులతో చర్చించి ఇనుగుంట గ్రామం నుంచి ఎస్సీ కాలనీ వరకు బస్సును నడిచేలా చర్యలు చేపట్టారు. ఇనుగుంట ఎస్సీ కాలనీ నుంచి బస్సును ప్రారంభించడంతో కాలనీ వాసులంతా సంతోషంగా బస్సులో ప్రయాణం చేశారు. ఉదయం 6 గంటలకు, 10 గంటలకు మధ్యాహ్నం ఒంటిగంటకు బస్సు రాకపోకలు జరుగుతాయన్నారు. రాత్రి ఇనుగుంటలో నైట్ హాల్ట్ చేస్తారు. ఇలా బస్సు ప్రయాణ వేళలను మార్చి రాకపోకలను పునరుద్ధరించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఇనుగుంట ఎస్సీ కాలనీ వరకు బస్సు సౌకర్యం కల్పించిన గూడూరు ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి కు కాటూరు.ఫణీందర్ రెడ్డి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం అధ్యక్షుడు వేలూరు.మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు మొరవనేని మస్తాన్ నాయుడు, బుజ్జమ్మ, కృష్ణమ నాయుడు, సాగర్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు...




## గుక్కెడు నీటి కోసం మహిళల ధర్నా



**గ్రద్దగుంట సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన**

**మూడు నెలలుగా దాహంతో అల్లాడుతున్నా అధికారులకు పట్టదా..?**

**పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం పై మహిళల ఆగ్రహం**

**ప్రజా సీమ ప్రతినిధి - తడ**

తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట గ్రామంలో ప్రజలకు కనీస అవసరమైన తాగు నీటిని కూడా అందించలేని దుస్థితి గ్రద్దగుంటలో నెలకొంది. గత మూడు నెలలుగా తీవ్ర నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నా సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది కనీసం స్పందించకపోవడం పై మహిళలు భగ్గుమన్నారు. గుక్కెడు నీటి కోసం ఇంకెంత కాలం ఎదురు చూడాలంటూ శుక్రవారం గ్రద్దగుంట సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. రోజువారీ అవసరాలకు నీరు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాగు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు సైతం నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికార యంత్రాంగం మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని మండిపడ్డారు. నీటి సమస్య పై పలుమార్లు పంచాయతీ సిబ్బందికి విన్నవించినా ఫలితం లేదని మహిళలు ఆరోపించారు. మూడు నెలలుగా ప్రజలు దాహంతో అల్లాడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు..? ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే సచివాలయాలు ఎందుకు..? పంచాయతీ సిబ్బంది బాధ్యత ఏమిటి..? అంటూ నిలదీశారు. కనీసం తాగునీరు అందించాల్సిన అధికారులు ఇప్పుడు ఎందుకు కనిపించడం లేదని మహిళలు ప్రశ్నించారు. ప్రజలకు గుక్కెడు నీరు అందించలేని పాలన పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రద్దగుంటలో తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మహిళలు హెచ్చరించారు...





ప్రజాసీమ

# ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజా సీమ ప్రతినిధి - నాయుడుపేట

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహ ప్రతిష్టకు అడ్డుపడితే ఉపేక్షించబోమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో చట్టం ఎవరికీ చుట్టం కాదని తన పని తాను చేస్తుందని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని ఎమ్మెల్యే అన్నారు. ఐదేళ్ల వైసిపి హయాంలో అరాచక పాలనతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి అరాచకాలు సృష్టించిన వ్యక్తులు నేడు ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు అడ్డుపడితే కూటమి పార్టీ నాయకులు తగిన బుద్ధి చెబుతారన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి చట్టాన్ని గౌరవించాలని సూచించారు. మండల అధికారులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే పని చేస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేస్తుందన్నారు. మహిళలను అడ్డుపెట్టుకుని అరాచకాలు చేయడం తగదన్నారు. ఇకనైనా కక్ష సాధింపు ఆరోపణలకు స్వస్తి పలకాలన్నారు. హుందాగా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట లో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య టిడిపి నేత శిరసనంబేటి చైతన్య కృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు...



# మావిళ్లపాడు ఏపీ మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

ప్రజాసమీక్ష ప్రతినిధి - దొరవారిసత్రం





ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పని తీరును స్వయంగా పరిశీలించేందుకు దొరవారిసత్రం మండల తహసీల్దార్ రాజేంద్ర శుక్రవారం మావిళ్లపాడు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లి ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు కూర్చుని భోజనం చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించి, వడ్డిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంట గదిలోని సామాగ్రి గురించి అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ రాజేంద్ర స్వయంగా భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం, చదువు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి గదిలో పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, ఎన్రోల్‌మెంట్ వివరాలు, ఇతర పరిపాలనా అంశాలను సమీక్షించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల సమస్యల పై ఉపాధ్యాయ బృందంతో చర్చించారు. పాఠశాలలో అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలని అధికారులు, ఉపాధ్యాయులకు తహసీల్దార్ రాజేంద్ర సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# మల్లయ్యపల్లి - దోర్నకంబాల రోడ్డుకు శరవేగంగా మరమ్మతులు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తక్షణ స్పందన.

ప్రజా సీమ : చంద్రగిరి.

చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి నుండి దోర్నకంబాల వెళ్లే ప్రధాన రహదారి భారీ వాహనాల (హెవీ వెహికల్స్) రాకపోకల వల్ల తీవ్రంగా దెబ్బతిని, గుంతలమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను స్థానిక కూటమి కార్యకర్తలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే పులివర్తి నాని సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ బి (R&B) శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి, వెంటనే సదరు రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అంతేకాకుండా, పనులు జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తూ ఆ ఫోటోలను తనకు పంపాలన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు యుద్ధప్రతిపాదికన రంగంలోకి దిగి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యకర్తలు సమస్యను తెలపడమే ఆలస్యం.. గంటల వ్యవధిలోనే పనులు మొదలుపెట్టించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని తక్షణ పనితీరుపై స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



# అంగన్వాడి కేంద్రం తనిఖీలో పాల్గొన్న టీడీపీ యువ నాయకుడు దువ్వూరు.జనార్ధన్ రెడ్డి





## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజల్లో ఉంటున్న జనార్ధన్ రెడ్డి

ప్రజా సీమ ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో సాయిప్రసాద్ మరియు టీడీపీ కల్లూరు పంచాయతీ ఇంచార్జ్ దువ్వూరు.జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించిన ఎంపీడీవో సాయిప్రసాద్, ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని ఈ విషయంలో సిబ్బంది మరింత శ్రద్ధతో పని చేయాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, హాజరు వివరాలు, ఆహార నిల్వల వివరాలను పరిశీలించారు. కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు, కల్లూరు పంచాయతీ ఇంచార్జ్ దువ్వూరు.జనార్ధన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడడం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి కార్యక్రమాలతో జనార్ధన్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. కల్లూరు గ్రామ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమవుతూ..గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. ప్రజలకు అవసరమైన ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గ్రామ స్థులు అభినందిస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగిస్తూ.. గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న దువ్వూరు.జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందడం ఎంతో ముఖ్యమని గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# కోత్రమేనుగుంటలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం.









## తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి.

## తుడా నిధులతో నూతన మురుగునీటి కాల్వల నిర్మాణానికి ఘనంగా భూమి పూజ

## సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశం.

ప్రజా సీమ : తిరుపతి.



తిరుపతి నగర పరిధిలోని కోత్రమేనుగుంట ప్రాంతంలో కాల్వల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు పడ్డాయి. తిరుపతి నగరాభివృద్ధి సంస్థ నిధులతో నిర్మించతలపెట్టిన నూతన మురుగునీటి కాల్వల (డ్రైనేజీ) నిర్మాణ పనులకు తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి ఈరోజు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గత పాలనలో కోత్రమేనుగుంట ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యంతో వదిలేశారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక స్థానిక ప్రజలు, ఇళ్లలో మురుగునీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కోత్రమేనుగుంట పరిసర ప్రాంతాల్లో మురుగునీరు సరిగ్గా ప్రవహించక, వర్ష కాలంలో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. ప్రజల ఆరోగ్య భద్రత, నగర సుందరీకరణే ధ్యేయంగా తుడా నిధులను కేటాయించి ఈ నూతన మురుగునీటి కాల్వల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని చైర్మన్ పేర్కొన్నారు. గతంలో తుడాను కేవలం ఒకే ఒక్క నియోజకవర్గానికి పరిమితం చేసి రాజకీయం చేశారని,మా కూటమి ప్రభుత్వంలో తుడాను ఒకే నియోజక వర్గానికి పరిమితం చేయకుండా,తుడా పరిధిలోకి వచ్చే తొమ్మిది నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం" అని డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, కోత్రమేనుగుంటతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా నూతన కాల్వలు, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామని,నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు మాట్లాడుతూ తుడా చైర్మన్ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. కోత్రమేనుగుంట ప్రాంతంలో దశాబ్దాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యపై దివాకర్ రెడ్డి కి తుడా చైర్మన్ కాగానే వినతిపత్రం సమర్పించామని తెలిపారు. మేము వినతి చేసిన వెంటనే ఆయన స్పందించి, కేవలం 2 నెలల లోపే నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి, ఈరోజు భూమి పూజ చేయడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందనీ, ఇచ్చిన మాట ప్రకారం వేగంగా స్పందించే ఇలాంటి నాయకుడు తుడా చైర్మన్ కావడం తిరుపతి ప్రజల అదృష్టం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్రోపాధ్యక్షుడు నరసింహ యాదవ్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తిరుపతి తెదేపా ఇంచార్జి జేబీ శ్రీనివాస్,తిరుపతి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శారద,పులిగోరు మురళి కృష్ణ,కూటమి నాయకులు, తుడా యస్ఈ రవీంద్రయ్య, తుడా,మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కుమారి లాస్య భరతనాట్యం అరంగేట్రం మహోత్సవం









ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డా.డాలర్స్ దివాకర్ రెడ్డి.

కళలు, సంస్కృతిని ప్రోత్సహించడంలో నా వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుంది: తుడా చైర్మన్

చదువుతో పాటు అన్ని రంగాల్లో యువత రాణించాలి.

పిల్లల్లోని సృజనాత్మకతను, కళలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి



**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన కుమారి లాస్య భరతనాట్యం 'అరంగేట్రం' (తొలి ప్రదర్శన) కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా.డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కుమారి లాస్య ప్రదర్శించిన భరతనాట్య విన్యాసాలను ఆయన ఆద్యంతం తిలకించి, అభినందించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా.డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:సమాజంలో కళలను, భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరమే కాకుండా కళలకు నిలయమని, ఇలాంటి వేదికలపై స్థానిక ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం సంతోషకరమన్నారు. యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలో దాగున్న నైపుణ్యాలను వెలికితీసి అన్ని రంగాలలో రాణించాలన్నారు. నిరంతరం కష్టపడుతూ, క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని నేను ఎప్పుడూ యువతకు పిలుపునిస్తుంటానని, నేటి సమాజంలో సర్వతోముఖాభివృద్ధి అత్యంత అవసరమన్నారు. పిల్లలపై కేవలం చదువుల కోసమే ఒత్తిడి తీసుకురావద్దని ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు హితవు పలికారు. చదువుతో పాటు క్రీడలు, లలిత కళల వైపు పిల్లలను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కళలు మానసిక వికాసానికి, సంస్కారవంతమైన ఎదుగుదలకు దోహదం చేస్తాయని, లాస్య అరంగేట్రం వెనుక ఆమె తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం ఎంతో అభినంద నీయమని కొనియాడారు.లి నృత్య భంగిమలతో, అద్భుతమైన హావభావాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కుమారి లాస్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నాట్య రంగంలో తిరుపతి ఖ్యాతిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి ని కుమారి లాస్య కుటుంబ సభ్యులు దుస్సలవా, శ్రీవారి ప్రతిమతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కళాకారులు, నాట్య ప్రియులు మరియు లాస్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత, భవిష్యత్ అభివృద్ధి మరియు ట్రాఫిక్ అవగాహనపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు.





- జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ.
- విద్యార్థుల భద్రత, భవిష్యత్ లక్ష్యాలపై ప్రత్యేక మార్గదర్శకత్వం.
- సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై హెచ్చరికలు.
- రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన.
- మహిళా మరియు చిన్నారుల రక్షణ చట్టాలపై వివరాలు.
- తిరుపతి రైల్వే స్టేషన్‌లో టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం.
- భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడంపై సూచనలు.
- భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడంపై సూచనలు.




**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు ఈ రోజు ఉదయం జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినాయి. కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు భద్రత, విద్య, క్రమశిక్షణ మరియు సమాజంలో బాధ్యతా యుతమైన ప్రవర్తనపై మార్గనిర్దేశం చేశారు.పోలీసు అధికారులు మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, అపరిచితులతో ఇంటర్నెట్ ద్వారా పరిచయాలు వంటి అంశాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే చదువుపై దృష్టి సారించడం, మంచి స్నేహితులను ఎంచుకోవడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు లోనుకా కపోవడం ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని వివరించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమయపాలన మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం పెంపొందించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అవగాహన భాగంగా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని అధికారులు వివరించారు. మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, వేధింపుల నివారణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని సూచించారు. ఇందులో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం మరియు ఇతర రోడ్డు భద్రతా నియమాలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని డ్రైవర్లకు అవసరమైన సూచనలు అందించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చట్టాల పట్ల గౌరవం, భద్రత పట్ల జాగ్రత్త, సైబర్ అవగాహన మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వ భావన పెంపొందించేందుకు, అలాగే ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తిరుపతి జిల్లా పోలీసులు తెలిపారు.


# యువకుడి ప్రాణం తీసిన కేబుల్ తవ్వకాలు

## కేబుళ్లు వేసేందుకు రోడ్డు పక్కన తవ్వకాలు, మట్టి దిబ్బలు

**ప్రజా సీమ ప్రతినిధి - గూడూరు రూరల్**




నెల్లూరు జిల్లా గూడూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గూడూరు రాపూరు మార్గంలో తిప్పవరపాడు దాటాక భూగర్భ కేబుళ్లు కోసం ఆర్అండ్బి రోడ్డు పక్కనే గాడి తీసి ఆమట్టి రోడ్డు పై పోయడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి మట్టి దిబ్బలు ఢీ కొని సైదాపురం మండలం పాలూరు గ్రామానికి చెందిన రుద్రరాజు వెంకటేశ్వర్లు రాజు అనే యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఇటీవలే ఆ యువకునికి వివాహం జరిగినట్లు తెలుస్తుంది. సైదాపురం మండలం వ్యాప్తంగా అనేక చోట్ల భూ గర్భ కేబుల్ కోసం, వాటర్ పైపు లోను కోసం భారీ గోతులు తీస్తున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నా ప్రాణాలు పోతున్నా అసలు పట్టించుకునే వారు లేరు. కొందరు స్థానికులు అక్కడక్కడ వ్యతిరేకిస్తున్నా అభివృద్ధి పనుల పేరుతో అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. అభివృద్ధి చేయాలి కానీ నిబంధనలు ప్రకారం రోడ్డుకు మూడు మీటర్లు అవతల తవ్వాలి. పనులు పూర్తయ్యాక రీ కన్స్ట్రక్షన్ చేయాలి. మున్సిపాలిటీల్లో పనులు జరిగినా..పంచాయతీల్లో పనులు జరిగినా సదరు అధికారులు వద్ద అనుమతి తీసుకోవాలి, తవ్వకాలు వల్ల జరిగే డ్యామేజ్ పూర్తి స్థాయిలో రీ కన్స్ట్రక్షన్ చేయాలి ఇందుకు గాను కొంత గ్యారంటీ కింద బ్యాంక్ డిపాజిట్ చేయాలి, రోడ్డు పక్కన తవ్వకాలు జరిగే సమయంలో రోడ్డు పై మట్టి పోయకూడదు, వాహన దారులకు ఇబ్బందుకు కలిగించకూడదు, ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారి పర్యవేక్షణ ఉండాలి ఇలా ఎన్నో నిబంధనలు వున్నా అన్ని నిబంధనలు తుంగలో తొక్కి కొందరి చేతులు తడిపి ఇష్టా రాజ్యంగా రోడ్లు నాశనం చేస్తున్న గుత్తేదారులు కారణంగా ఎంతో మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. వెంకటేశ్వర్లు మరణానికి పరోక్షంగా, ప్రత్యక్షంగా కారణం అయిన మట్టి దిబ్బలు రోడ్డు పై పోసిన భూగర్భ కేబుల్ గుత్తేదారు పై రోడ్డు పై మట్టి పోస్తున్న పట్టించుకొని ఆర్ అండ్ బి అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని మృతిని కుటుంబ సభ్యులను ఆర్దికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు...



# తిరుమలలో చోరీ కేసును ఛేదించిన తిరుమల టు టౌన్ పోలీసులు --

## ముద్దాయి అరెస్ట్, రూ.60,000 నగదు స్వాధీనం

**ప్రజా సీమ : తిరుమల.**



తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 59/2026 (U/s 305(a), 331(4) BNS) కేసును పోలీసులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.60,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే జార్ఖండ్ కు చెందిన ఒక భక్తుడు తన కుటుంబ సభ్యులతో పాటు శ్రీవారి దర్శనార్థమై వచ్చి తిరుమలలోని ఏ.ఎన్.సి. రూమ్ నెం.414-ఇలో బస చేసి రూమ్ లాక్ చేసి శ్రీవారి దర్శనానికి వెళ్లడం జరిగింది తిరిగి వచ్చే లోపు గుర్తుతెలియని వ్యక్తులు కిటికీ ద్వారా ప్రవేశించి సుమారు రూ.95,000 నగదు చోరీ చేసినట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్ తిరుమల లో ఫిర్యాదు చేయడం జరిగింది,రాజశ్రీ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి సాంకేతిక ఆధారాల ద్వారా ముద్దాయిని గుర్తించి తిరుమలలో అరెస్ట్ చేయడం జరిగింది,నిందితుడు ఉప్పు గోవర్ధన్ (25), తిరుపతి రూరల్ మండలానికి చెందినవాడు. నిందితుడు గత రెండు నెలల క్రితం తిరుమలలో శానిటేషన్ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ఉండి ఈ చర్యకు పాల్పడ్డాడు, ఇతడు గతంలో కూడా పలు దొంగతనం కేసులలో అరెస్టై విచారణ ఎదుర్కొంటున్నాడు,నిందితుడి వద్ద నుండి రూ.60,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచడమైనది,శ్రీవారి భక్తులకు తిరుపతి జిల్లా పోలీసుల విజ్ఞప్తి:శ్రీవారి భక్తులు తాము తీసుకున్న వసతి గదుల నందు విలువైన వస్తువులు ఉంచి వెళ్ళవద్దని, గదులు, విడిచి వెళ్లే సమయంలో తలుపులు, కిటికీలు సక్రమంగా లాక్ చేసి వెళ్ళవలెను, విలువైన నగదు, ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవ 112కు సమాచారం అందించాలని కోరడమైనది,

# రేణిగుంటలోనే తొలి డిజిటల్ ఇండోర్ ఆడిటోరియం 'లలితం' ప్రారంభం

**ప్రజా సీమ ప్రతినిధి - రేణిగుంట**



డా. బషీర్స్ తపస్యా స్కూల్‌లో డిజిటల్ ఇండోర్ ఆడిటోరియం "లలితం"ను పాఠశాల చైర్మన్ లలితమ్మ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ ములో విద్యార్థులు ఉత్సాహభరితముగా పాల్గొని పండుగ వాతావ రణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం స్కూల్ కరస్పాండెంట్ షేక్ విక్రమ్ షాలి మరియు డైరెక్టర్ కె.అనూషా ల పర్యవేక్షణలో జరిగినది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విద్యార్థులను ఉద్దేశించి ఉన్నతమైన కలలు కనాలని మంచి విలువలతో ఎదిగి దేశానికి సేవ చేసే నాయకులుగా తయారావ్వాలని "నేటి చిన్నారులు ఈ" లలితం" వేదిక నుంచే కళా రంగంలో రాణించి సంపూర్ణ ప్రతిభతో ప్రకాశించాలని అన్నారు. "పాఠశాల నిర్దేశ కులు శ్రీమతి అనుషా విక్రమ్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'లలితం' డిజిటల్ ఇండోర్ ఆడిటోరియం కళల ద్వారా విద్యార్థుల విద్యా, సాంస్కృతిక, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు వేదికగా నిలవనుందని పేర్కొంటూ..ఈ ప్రారంభంతో డా"బషీర్స్ తపస్యా స్కూల్ విద్యా రంగంలో మరో వినూత్న మైలురాయిని చేరుకుంది అని పేర్కొన్నారు...

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma